తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 | పేజీలు : 8

## ఘనంగా ముగిసిన పెద్ద గట్టు జాతర

**ఐదు రోజుల పాటు కొనసాగిన లింగమంతుల స్వామి వారి జాతర**

- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా పెద్దగట్టు..
- బేరిల చప్పులతో, శివ సత్తుల విన్యాసాలతో...
- ఓ లింగా.. నామ స్మరణతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- ఘనంగా మకర తోరణం తరలింపు





**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని దురాజ్ పల్లిలో మాఘ మాసంలో ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతరకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుండి కులమతాలకు అతీతంగా ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 16న ప్రారంభమైన పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతర గురువారంతో ఘనంగా ముగిసింది. జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం కేసారం నుండి దేవరపెట్టె తరలింపు. దీనినే అందనం పెట్టె, అందనపు సౌడమ్మ పెట్టె, లింగమంతుల స్వామి చౌడమ్మ పెట్టె అని పిలుస్తారు. మహబుబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన బైకాని వంశస్థుల ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో తంతు జరిపించారు. ఈ దేవరపెట్టెలో యాదవులు ఆరాధించే 33 దేవతా గణం ఉంటారు. వారు చౌడమ్మ, గంగ, యలమంచమ్మ, ఆకుమంచమ్మ, మాణిక్యమ్మ 5 గురు రాజులు, 5 చెంచులు భూమి నేడు, భూసాని వినాయకుడు, బ్రహ్మ, వారావహతారం లింమంతుల స్వామి అంబారిపై పాపాణాక్షి నాగేంద్రుడు ఉంటారు. ఈ నెల 16న ఆదివారం అర్ధరాత్రి కేసారం గ్రామంలో దేవరపెట్టె తరలింపుకు ముందుగా మెంతబోయిన వంశస్థులకు చెందిన దేవరగుడిలో దేవర పెట్టెను అలంకరించారు. వీరు మెంతబోయిన, మున్న, మిగతా2లో



## నేటి నుంచి దర్గా ఉత్సవాలు

**ఉత్సవాలకు ముస్తాబవుతున్న దర్గా..**

**మత సామరస్యానికి ప్రతీక హాజరత్ అబ్బాస్ దర్గా**

**చింతపల్లి, ఫిబ్రవరి 20 (జనం సాక్షి)** జిల్లా లో రెండో జానపహాడ్‌గా, హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలిచే హాజారత్ అబ్బాస్ ఉర్సు ఉత్సవాలకు దర్గా ముస్తాబైంది. చింతపల్లి మండలం పీకే మల్లేపల్లిలో గల ఈ దర్గాలో ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభంకానున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉర్సు ఉత్సవాలకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. మంగళవారం రాత్రి 11 గంటలకు దర్గా ముత్తవెల్లి చాంద్‌పాష గృహం నుంచి గంధం (సందల్) ఒంటెపై భక్తజన సందోహంతో ఊరేగింపుగా వచ్చి దేవుడికి చెల్లించనున్నారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా తో పాటు మహబూబ్‌నగర్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో చేరుకుంటారు. దర్గాను దర్శించుకున్న వారికి మిగతా8లో

## క్రిమినల్ థార్ గ్యాంగ్ లీడర్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ అరెస్ట్

- ➪ అంతర్ రాష్ట్ర దొంగల ముఠా థార్ గ్యాంగ్ ప్రధాన నిందితుడు అరెస్టు,మరో ముగ్గురు పరారీ
- ➪ ప్రధాన నిందితుడు మహమ్మద్ అష్రఫ్ ఖాన్ పై దేశవ్యాప్తంగా పలు దొంగతనాల కేసులు
- ➪ నిందితుని నుండి 25 లక్షల నగదు,కారు స్వాధీనం : ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నలగొండ బ్యూరో,ఫిబ్రవరి 20, (జనంసాక్షి):** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రయివేట్ ట్రావెల్ బస్ లో నుంచి రు.25 లక్షలనుదొంగలించి పరారైన థార్ గ్యాంగ్ కు చెందిన పేరు మోసిన క్రిమినల్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ ను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్తరలించామని ఎస్పీ శరత్ చంద్ర పవార్ చెప్పారు. నిందితుల కోసం నాల్గు ప్రత్యేక బృందాలుపనిచేసి,ప్రధాన నిందితున్ని చాకచక్యంగా పట్టుకొని అదుపులో తీసుకున్నారని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ నిందితుల వివరాలు వెల్లడించారు. ఈనెల 9న చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే శ్యామ్ సర్దార్ ట్రావెలింగ్ బస్సులో ప్రయాణిస్తున్న,నెల్లూరుకు చెందిన బోయిన వెంకటేశ్వర్లు హైదరాబాద్ లోని మౌరీ టెక్ సంస్థ యజమాని దామోదర్ రెడ్డికి సంబంధించిన వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన రు.25 లక్షలను హైదరాబాద్ తీసుకెళు_న్నాడు. ఈ బస్సు నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పూజిత హెూటల్ వద్ద ఉదయం 9 గంటలకి అల్పాహారం కోసం ఆపగా,కిందికి దిగి మూత్ర విసర్జన చేసి వచ్చి తన బ్యాగులో వున్న రు.25 లక్షలు కనిపించక పోవడంతో, గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచారని, బాధితుడు నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నార్కట్ పల్లి సీఐ ఆధ్వర్యంలో నాలుగు బృందాలను ఏర్పాటు చేశామని,ఈ క్రమంలో పూజిత హెూటల్లో సీసీ కెమెరాలను పరిశీలించగా ఒక మారుతి సుజుకి ఫ్రాంక్స్ ఎంపీ-09-డియు9680 మిగతా2లో

## భక్త జనసంద్రోహం

- ◆ వైభవంగా రెక్కల రామక్క నిండు జాతర
- ◆ మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, తెల్ల వెంకట్రావు
- ◆ గిరిజన సాంప్రదాయాలతో ఘన స్వాగతం

వార్త 2వ పేజీలో

## ముగిసిన పెద్దగట్టు జన జాతర

**చివరి రోజు వైభవంగా మకర తోరణం తరలింపు**

**జాతరను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు..**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ఐదు రోజుల పాటు ఓ లింగా.. ఓ లింగా.. నామస్మరణతో మార్మోగిన పెద్దగట్టుజాతర గురువారంతో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రకటించారు. చివ్వెంల మండలం దురాజ్ పల్లిలో మిగతా2లో

## 17 మందికి యావజ్జీవ కారాగార శిక్ష

**రాచకొండ పోలీసుల వేగవంతంగా నిష్పాక్షిక విచారణతో నేరస్థులకు కఠిన శిక్షలు**

**ఎస్సీ ఎస్టీల మీద నేరాలకు పాల్పడే వారిమీద కఠిన చర్యలు**

నలగొండ బ్యూరో,ఫిబ్రవరి18,జనంసాక్షి: యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని అడ్డగూడూర్ మండలంలో జరిగిన హత్యకేసులో మిగతా2లో


# క్రిమినల్ ధార్ గ్యాంగ్ లీడర్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ అరెస్ట్




నెంబర్ గల కారులో నలుగురు వ్యక్తులు వచ్చారు,ఒక వ్యక్తి బస్సులోకి ఎక్కి బ్యాగును తీసుకొని కిందికి వచ్చి,అదే కారులో హైదరాబాదు వైపు వెళ్తున్నట్టు గుర్తించాం.సీసీ కెమెరాలు ఆధారంగా నలుగురు వ్యక్తుల ఫోటోలని గుర్తించి,ప్రతి క్రైమ్ టీంలకు పంపించాం,పాత నేరస్థుల ఫోటోలతో సరి పోల్చడం తో వీరు మద్యేప్రదేశ్ చెందిన ధార్ గ్యాంగ్ గా సీసీస్ పోలీస్ లు గుర్తించి,సిసియస్ సీఐ జితేందర్ రెడ్డి,యస్.ఐ వెంకట్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి, సత్యనారాయణ లతో కూడిన ప్రత్యేక బృందం మధ్యప్రదేశ్ లోని ధార్ జిల్లాలో మనవార్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక ప్రధాన నిందితుని పట్టుకొని అతని వద్ద నుండి రు.25 లక్షలు రూపాయలు,ఒక కారు ను,స్వాధీనం చేసుకొని,అక్కడి ప్రాంతలోని కోర్టులో హాజరు పరిచి,గురువారం నార్కట్ప ల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించడం జరిగింది.ఈ అంతర్ రాష్ట్ర నిందితులు విలాసాలకు అలవాటు పడి అక్రమ మార్గం లో డబ్బులు సంపాదించాలని, దొంగతనాలకు పాల్పడుతూ,ఈ క్రమంలో స్వంత రాష్ట్రం లో అనేక దొంగతనాలు చేసి జైలుకు వెళ్లారు.ఈ క్రమంలో సొంత రాష్ట్రంలో దొంగతనాలు చేస్తే పోలీసులు పట్టుకుంటున్నారని నిర్ణయింకొని,ఈ దొంగతనాలలో భాగంగా హైవే రోడ్ల వెంబటి ప్రయాణిస్తూ రోడ్డు పక్కన ఉండే పెద్ద పెద్ద హొటల్స్ దగ్గర ఆగి, అక్కడికి వచ్చే ట్రావెల్స్ బస్ లను గమనిస్తూ బస్ లోని ప్రయాణికులు టిఫిన్ చేయడానికి బస్సు దిగగానే బస్సులోకి వెక్కి రెక్కి చేసి దొంగతనాలు చేశారు.ఈనెల తొమ్మిదిన నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో హైవే పక్కన ఉన్న పూజిత హొటల్ వద్దకు ప్రైవేట్ ట్రావెల్ బస్సు రాగనే,అట్టి బస్సు లోని ప్రయాణికులు తమ లగేజ్ ను బస్ లోనే ఉంచి టిఫిన్ కోసం బస్సు దిగడం గమనించి,బస్సులో ఉన్న బ్యాగ్ లను తనిఖీ చేయగా అందులో డబ్బులు ఉండడం గమనించి,ఆ బ్యాగ్ లోని డబ్బును వీరి బ్యాగ్ లో వేసుకొని దిగి కారులో హైద్రాబాద్ మీదిగా మధ్య ప్రదేశ్ లో వారి స్వగ్రామాని వెళ్ళరు.ప్రత్యేక బృందాల ద్వారా అక్కడికి చేరుకొని,అక్కడి పోలీస్ ల సహాయం తో రు.25 లక్షలు,ఒక కారు, మొత్తంగా రు.35 లక్షలను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరిచాం. గతంలో నిందితుడు అష్రఫ్ పై పూణే (మహారాష్ట్ర) ఇండోర్ జిల్లాలోని సిమ్రోల్ పోలీస్ స్టేషన్‌లో దొంగ తనానికి సంబంధించిన నేరాలు, మనవార్ పోలీస్ స్టేషన్‌లో దాడికి సంబంధించిన నేరాలు నమోదయ్యాయి. సుళ్ళూరు పేట, నెల్లూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను పలు కేసులు నమోదు అయ్యాయి. పరారీ లో ముగ్గురు నిందితులున్నారు.ఈ కేసును నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఛేదించిన సి.సి.యస్ సిఐ జితేందర్ రెడ్డి,నార్కట్ పల్లి సిఐ నాగరాజు,యస్.ఐలు క్రాంతి కుమార్,వెంకట్ రెడ్డి సీసీస్ హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని,పుష్పగిరి,కానిస్టేబుల్ సత్యనారాయణ లను ఎస్పి అభినందిచి,రివార్డ్ ప్రకటించారు.

# భక్త జనసంద్రోహం

- వైభవంగా రెక్కల రామక్క నిండు జాతర
- మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, తెల్ల వెంకట్రావు
- గిరిజన సాంప్రదాయాలతో ఘన స్వాగతం






ఆళ్లపల్లి ఫిబ్రవరి 20 (జనంసాక్షి)

భక్త జన సంద్రోహంగ మారిన రెక్కల రామక్క జాతర ప్రాంగణం, రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతర అంగరంగ వైభవంగా గురువారం జరిగింది. మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పెద్దూరు గ్రామంలోని రెక్కల రామక్క, వనదేవతలను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెలం వెంకట్రావు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పూజారులు ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గిరిజన సాంప్రదాయ ప్రకారం డప్పు ,డోలీలతో నృత్యాలు చేశారు. జాతర చూడడానికి నలుమూలల నుండి కొమరం వంశీయులతో పాటు, పలు జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ జాతర ప్రాముఖ్యత కలిగిందని భక్తుల నమ్మకం, వనదేవతలు పాండవుల గుట్ట నుండి గర్భగుడికి చేరుస్తారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... సింధు నాగరికత మూలంతో కూడిన కోయ జాతి చరిత్రను లిపి నుండి వచ్చిన ఆదివాసి సాంప్రదాయమని అన్నారు. దేవుడిని దర్శించుకుంటే దీర్ఘకాలిక వ్యాధులు, సంతాన ప్రాప్తి ,సర్వరోగ నివారణ, గ్రహ శాంతి కలుగుతుందని అన్నారు. సుమారు రెండు లక్షల సంవత్సరాల ముందు నుండి కొమరం (బేరంబోయిన) వంశం పుట్టు పూర్వం చరిత్రను పడిగ, దాలుగడ్డ రూపంలో చిత్రలిపితో అతి పవిత్రంగా వనదేవత లను, అందించిన గొప్ప చరిత్ర గా ఉండడంతో కొమరం వంశీయులతో పాటు ములుగు, వరంగల్, చత్తీస్గడ్, ఖమ్మం, మహబూబాబాద్ తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా ఈ జాతరకు చేరుకొని మొక్కులు తీర్చుకుంటారు. ఇల్లందు డీఎస్పి చంద్రబాను, స్థానిక ఎస్సై రతీష్ నేతృత్వంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొమరం వంశీయులు మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, రైతు సమన్వ య కమిటీ అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, మంగపేట మాజీ ఎంపీపీ కొమరం వసంతరావు, కొమరం సత్యనారాయణ ,కొమరం రామ్మూర్తి ,కొమరం రాంబాబు, కొమరం వెంకటకృష్ణ ,కోమరం వెంకటేశ్వర్లు, కొమరం సతీష్, ఆలయ పూజారులు కొమరం కనకయ్య, కొమరం సీతయ్య ,లాలయ్య, రఘుబాబు ,రవి, మాజీ ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య, ప్రభుత్వ వైద్యులు సంఘమిత్ర, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# 17 మందికి యావజ్జీవ కారాగార శిక్ష

నల్లగొండ జిల్లా ఎస్సీ,ఎస్టీ జిల్లా అదనపు జడ్జీ రోజా రమణి మంగళవారం17మందికి జీవిత ఖైదీ విధిస్తూ సంచలన తీర్పు వెల్లడించారు.2017 లో పాత కక్షల నేపథ్యంలో అడ్డగూడూర్ మండలం ఆజీంపేట గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన బట్ట లింగయ్యను 2017 లో 18 మంది కలిసి హత్య చేశారు.అప్పటి నుండి కేసు పెండింగ్లో వుంది. మంగళవారం కేసు ఫైనల్ కి వచ్చింది.నిందుతుల్లో ఒక వ్యక్తి అప్పటికే మరణించడం జరిగింది.పూర్తి సాక్ష్యాధారాలను అడ్డగూడూర్ పోలీసులు పకడ్బందీగా కోర్టులో సాక్ష్యాలను ప్రవేశ పెట్టగా కేసు పూర్వ పదాలు పరిశీలించి న్యాయమూర్తి రోజారమణి17 మందికి యావజ్జీవ కారాగార శిక్షను విధించారు.జడ్జిమెంట్ అనంతరం దోషులు,వారి కోసం వచ్చిన కుటుంబ సభ్యుల రోధనలతో కోర్టు ఆవరణ

దద్దరిల్లిపోయింది.నల్లగొండ ట్రాపిక్ సిఐ రాజు,మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ విజయ,కఠిన బందోబస్తు ఏర్పాటు మధ్యన బస్సులో దోషులను జైలుకి పంపించారు.

## ఘనంగా ముగిసిన పెద్ద గట్టు జాతర

గోర్ల వార్ల సహకారంతో దేవరపెట్టెకు పూజలు నిర్వహించారు.బైకానులు బేరీలు, డప్పు చప్పుళ్లతో కథానానం రూపంలో లింగమంతులు, చౌడమ్మలను ఆరాధిస్తూ మెంతబోయిన గోర్ల వంశీయులతో దీపారాధన చేసి పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్యన ఓ లింగా ఓ లింగా నామస్మరణతో పాదయాత్రగా పెద్దగట్టుకు చేరుకొని సంప్రదాయం ప్రకారం యాదవుల హక్కుదారులైన మున్న, మెంతబోయిన వంశానికి చెందిన ప్రతిమ ఇంటి నుంచి మహిళలు మంద గంపలను మోసుకుంటూ జాతరకు బయలుదేరినారు. వీరు దేవరపెట్టె ఊరేగింపుతో పాటు గంపలను ఎత్తుకొని వచ్చి లింగమంతుల స్వామి చౌడమ్మ దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వీరు పూజలు నిర్వహించిన తర్వాతనే మిగతా కులాలకు చెందిన భక్తులు గంపల ప్రదర్శనలు చేశారు. రెండో రోజు చౌడమ్మ తల్లికి భక్తులు సాంప్రదాయరీతిలో బోనాలను అత్యంత వైభవంతో సమర్పించారు.ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశానుసారం పెద్దగట్టు జాతర నేపథ్యంలో తెలంగాణ తోపాటు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్,ఛతీస్ ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్ లకు చెందిన ప్రజలు కుల మతాలకు అతీతంగా శివసత్తుల నృత్యాలతో,పూలు పసుపు, కుంకుమతో పూజించిన గంపలతో,డప్పు దరువుల శబ్దాలకు నృత్యలు చేస్తూ , ఓలింగా నామస్మరణాలతో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.మూడవ రోజైన మంగళవారం చంద్రపట్నం కార్యక్రమం కన్నుల పండుగగా కొన సాగింది. పసుపు కుంకుమలతో అలంకరించి పంచ వర్ణములతో వేసిన చంద్రపట్నంపై దక్షిణం దిక్కున లింగమంతుల స్వామి వారిని, ఉత్తరం దిక్కున మాణి క్యమ్మ దేవిని కూర్చోబెట్టి కళ్యాణం జరిగే కార్యక్రమంలో భాగంగా యాదవ పూజర్లు లింగమంతుల స్వామి వారి కళ్యాణం కథను, శ్రీ కృష్ణుడి చరిత్రపై పాటలు పాడుతూ అంగరంగ వైభవంగా జరిపించారు. నాలుగోవ రోజు బుధవారం నెలవార పట్నం మీద లింగమంతుల స్వామి, చౌడేశ్వరి అమ్మవారికి సంప్రదాయ పద్ధతిలో మెంతబోయిన వెంకన్న,మున్నా సందీప్ బోనం ఎత్తుకొన్ని చెల్లించారు. తదుపరి అమ్మవారికి నైవేద్యంను యాదవ పూజార్లు సమర్పించారు.స్వామివారికి నాలుగు రోజులుగా లక్షలాది మంది భక్తులు చెల్లించుకున్నారని, వారికి దిష్టి తగలకుండా చౌడేశ్వరి అమ్మవారి ముందు జంతుపూజ చేయటంతో నెలవారీ ఘట్టం ముగిసింది. తదుపరి దేవరపెట్టెను దురాజ్ పల్లి నుండి శివ సత్తుల విన్యాసాలతో, బేరిల చప్పులత్తో, ఓలింగా... నామస్మరణాలతో యాదవ పూజారులు కేసారంకు తరలించారు.జాతరలో చివరిరోజు గురువారం సూర్యాపేట పట్టణంలో యాదవ పెద్దలు మకర తోరణాలు ఊరేగించి వారి ఇంటి వద్దకు తీసుకెళ్లారు. ఖాసీంపేట యాదవ హక్కుదారులు పసిడి కుండలను తమ గ్రామానికి తరలించడటంతో ఐదు రోజుల పాటు జరిగిన జాతర ముగిసింది.చివరి రోజున హుండీల లెక్కింపు నిర్వహించారు.

## ముగిసిన పెద్దగట్టు జన జాతర

కొలువైన లింగమంతుల స్వామి వారి జాతరకు లక్షలాది మంది భక్తులు హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.తెలంగాణలోనే రెండో అతి పెద్దదైన ఈ జాతర ఈ నెల 16న సూర్యాపేట మండలం కేసారం గ్రామం నుంచి దేవరపెట్టె, సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి మకర తోరణాన్ని పెద్దగట్టుకు తీసుకురావడంతో ప్రారంభమైన విషయం విదితమే. జాతరలో అత్యంత ముఖ్య ఘట్టమైన సౌడమ్మ తల్లికి బోనాల చెల్లింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మంగళవారం చంద్రపట్నం, బుధవారం నెలవారం కార్యక్రమాలను చేపట్టారు.గురువారం మకర తోరణాన్ని సూర్యాపేటకు తరలించడంతో జాతర ముగిసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జిల్లా అధికారులు, ఆలయ పాలకవర్గం సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేశారని తెలిపారు.జాతర విజయవంతం కావడంలో అన్ని శాఖలు సమన్వయంగా పని చేశాయన్నారు. పోలీసు శాఖ అత్యాధునిక సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణను విజయవంతంగా నిర్వహించిందని,ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి ప్రజా రవాణాకు సహకరించిందని తెలిపారు. వైద్యారోగ్యశాఖ ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు సేవలందించారని తెలిపారు.పారిశుధ్య నిర్వహణలో మున్సిపల్ శాఖ, భక్తులకు తాగునీటికి ఇబ్బందులు ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టారని తెలిపారు. పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమన్వయంతో జాతర కవరేజీ నిర్వహించిం దని, జిల్లాలోని వివిధ పర్యాటక ప్రదేశాలపై ఫొటో ఎగ్జిబిషన్ ఆకట్టుకున్నాయని తెలిపారు. జాతర విజయవంతంగా నిర్వహించడంలో అధికారులతో పాటు భక్తులు సహకరించారని అన్నారు.ఈ సందర్భంగా అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

**ఆర్డీవో జి. నరసింహారావు..**



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)** రూరల్ మండలంలోని ఈనెల 25న ప్రారంభం అయ్యే తీర్థాల సంగమేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఖమ్మం డివిజన్ ఆర్డీఓ జి.నరసింహారావు సంబంధిత అధికారులకు ఆదేశించారు. సుప్రసిద్ధ సంగమేశ్వర స్వామి మహాశివరాత్రి జాతర మహోత్సవాల సంబంధించిన సమావేశం గురువారం ఖమ్మం ఆర్డీవో నరసింహారావు అధ్యక్షతన జరిగింది. తీర్థాల గ్రామంలోని సంగమేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. తొలుత అధికారులు సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.పంచాయతీ రాజ్,విద్యుత్ శాఖ, ఎక్సైజ్, పోలీస్, దేవాలయ శాఖ, ఆర్టీసీ తదితర శాఖల అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈనెల 25 నుంచి జాతర మహోత్సవాలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మౌలిక వసతులు, రవాణా, పారిశుధ్యం, విద్యుదీకరణ తదితర ఏర్పాట్లను ముమ్మరం చేయాలని దిశా నిర్దేశం చేశారు.జాతరకు వచ్చే ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది కలగకుండా సంబంధి,త అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని ఆదేశించారు. రెండు రోజుల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, దేవాలయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వీరస్వామి మండల తహ సిల్దార్ ఈ రాం ప్రసాద్, ఎంపీడీవో ఎస్ కుమా ర్, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ముస్కా రాజ్, దేవాల యం ఈవో శేషయ్యతో పాటు సం బంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి దర్గా ఉత్సవాలు

**ఉత్సవాలకు ముస్తాబవుతున్న దర్గా..**

**మత సామరస్యానికి ప్రతీక హాజరత్ అబ్బాస్ దర్గా**

కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం,

**దర్గా వద్ద జరుగనున్న కార్యక్రమాలు**

⇔21న శుక్రవారం రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు గంధం ఊరేగింపు,

⇔22న దర్గా వద్ద అన్నదానం, గుట్టపై ఓం శ్రీ గిరి మక్కా మహేశ్వరస్వామి వారి కల్యాణం

⇔శనివారం, ఆదివారం వేలాది మంది భక్తులు వస్తారని వారికి అన్ని వసతులు, సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.

ఇటు ఉత్సవాలకు పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే. బాలు నాయక్ , మాజీ ఎమ్మెల్యే. రవీంద్ర కుమార్ ,పలువురు ప్రముఖులను, వివిధ పార్టీల నాయకులను కలిసి ఆహ్వానించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.అదేవిధంగా కొండపైన ఓం శ్రీ గిరి మక్క మహేశ్వర స్వామి ఉత్సవాలు మూడు రోజులు నిర్వహిస్తున్నట్లు కూడా తెలిపారు.ఫ 23న భక్తులతో తిరాకులు(దీపారాధన), న్యాదులు (కందుర్లు) మొక్కులు చెల్లిస్తారు. దర్గా కమిటీ సభ్యులు ముత్తావలి మహమ్మద్ . పాషా, చైర్మన్ కె.వి..రమేష్ రాజు , కమిటీ సభ్యులు సయ్యద్ పాష ,యూసుఫ్ పాషా ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొంటారు..



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ విజయం సాధించాలి ..

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 (జనం సాక్షి)

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థి పూల రవీందర్ విజయం సాధించాలని సూర్యాపేట జిల్లా లింగమంతుల స్వామిని దర్శించిన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎన్నికలలో బీసీ ఉపాధ్యాయులు అందరూ బీసీ అభ్యర్థి అయినటువంటి పూల రవీందర్ గెలుపుకు కృషిచేసి బీసీల సత్తా చాటాలని ఆయన కోరారు రాష్ట్రంలో బీసీల ఉద్యమం పెద్ద ఎత్తున నడుస్తున్న సందర్భంలో ఈ ఎన్నికలు బీసీలకు చాలా కీలకమైన ఎన్నికల ని ఆయన అన్నారు ఉపాధ్యాయులలో చైతన్యం వచ్చి బీసీ అభ్యర్థి విజయం దిశగా అడుగులు పడితే రాష్ట్రంలో మార్పు మొదలవుతుందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల రాజ్యమే అని ఆయన అన్నారు రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలు విజయం సాధించాలని రాష్ట్ర రాజకీయంలో పెను మార్పు తీసుకురావాలని ఆయన కోరారు .. కార్యక్రమంలో దాసరాజు రవి, బోయిన ఉపేందర్, తిరుమలగిరి ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# అప్పారావు మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

**ఖమ్మం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి దండి సురేష్..**

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** కామ్రేడ్ పల్లపాటి అప్పారావు మృతి సిపిఐ పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరనిలోటని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరుపాడు గ్రామంలో అప్పారావు సంస్మరణ సభను మారుతీ రామారావు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ఏర్పాటు చేసిన చిత్రపటానికి అక్కడి సిపిఐ శ్రేణులతో కలిసి ఆయన పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ... అనేక అవాంతరాలు ఎదురైనప్పటికీ తన నమ్మిన ఎర్రజెండా కోసం తుది శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీరా రామ్మూర్తి నాయక్, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ , మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, నాయకులు బానోతు రాంకోటి, బానోతు రామ్మూర్తి, బండి ఉపేందర్, మాధవరావు, కర్ణం పెద్ద ఉపేందర్, ఎర్రబోయిన వెంకట నరసయ్య, పోదేటి అంజయ్య ,బండి రమణ ,ఎర్రబోయిన వెంకటనారాయణ, మారుతి నరేష్ ,నాగేందర్ ,ఎలుటూరి పున్నయ్య, శంకర్ ,నవీన్, కర్ణం చిన్న ఉపేందర్ , పొదేటి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎలక్ట్రీషియన్ లేబర్ కార్డు కలిగి ఉండాలి

**ప్రమాద బీమా ఆరు లక్షల నుండి 10 లక్షలకు పెంచాలి:**

**జిల్లా అధ్యక్షుడు సుధాకర్**



చంద్రుగొండ, **ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** ప్రైవేటు ఎలక్ట్రీషన్స్కు ప్రమాద బీమా ఆరు లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచాలని ప్రైవేట్ ఎలక్ట్రిషన్స్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం చంద్రుగొండ రైతు వేదికలో జరిగిన నూతనంగా ఏర్పడిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ అధ్యక్ష కార్యదర్శుల తో పాటు కమిటీని అభినందించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ కు అందే విధంగా కృషి చేయాలన్నారు. ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ అందరూ ఒకే సంఘం లో ఉండటం వల్ల పలు లాభాలు ఉన్నాయన్నారు. యూనియన్ లో ఉన్న ప్రతి సభ్యులకు అవసరాలకు అనుగుణంగా న్యాయం జరుగుతుందన్నారు. ఎలక్ట్రీషియన్స్ నాణ్యమైన పనిని చేయడం ద్వారా ఇతర మండలాల నుండి వేరే వారిని పిలుచుకునే అవకాశం ఉండదన్నారు. వినియోగదారులతో సఖ్యతగా ఉంటూ జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి బాబ్జి, జూలూరుపాడు మండల అధ్యక్షులు సుగుణ రావు, ప్రధాన కార్యదర్శి నరేష్, చంద్రుగొండ మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షులు షేక్ అసిఫ్, ఉపాధ్యక్షుడు బాబురావు ,ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేంద్ర ప్రసాద్ ,కోశాధికారి నజీర్, సభ్యులు హైమద్, హబీబ్, అబీద్ ,రమేష్, లక్ష్మణ్, వెంకటాచారి ,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**టేకులపల్లి, ఫిబ్రవరి 20(జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం అర్ధరాత్రి టేకులపల్లి లో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు... టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అజ్మీర బుజ్జి, శివ ల కుమారుడు అజ్మీర్ అశోక్ (34) టేకులపల్లి నుండి మోటార్ సైకిల్ పై సులానగర్ ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో టేకులపల్లి లోని సేవాలాల్ ఆలయం సమీపాన ఆగి ఉన్న బొగ్గు టిప్పర్ కు వెనుక భాగం వైపు ఎదురుగా వచ్చే వాహనం లైటింగ్ ఫోక్స్ కి ముందు ఆగి ఉన్న లారీ సరిగా కనిపించకపోవడంతో ఢీకొట్టాడు. తలకు తీవ్ర గాయం కావడంతో అధిక రక్తస్రావం జరిగి కొన ఊపిరితో ఉండటంతో, వెంటనే 108 వాహనం ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. టేకులపల్లి ఎస్సై కేసు నమోదు చేసి, కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించారు. అశోక్ అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సులానగర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, మృతుని స్నేహితుల ఆర్తనాదాలతో మారి మోగిపోయాయి.



మండలంలోని నలుమూలల నుండి కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు చేరుకొని అంతిమయాత్రలో పాల్గొన్నారు.



# ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

**మహా ధర్నాకు తరలివెళ్లిన న్యూడెమోక్రసీ నాయకులు**

**మునగాల, ఫిబ్రవరి 20(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే మహా ధర్నా కార్యక్రమానికి గురువారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామం నుండి సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కొక్కిరేణి గ్రామ శాఖ కార్యదర్శి ధరావత్ రవి మాట్లాడుతూ, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి పంటకు క్వింటాకు ఇరవై ఐదు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులతో సహా రైతులందరికి రైతుభరోసా, రైతు రుణమాఫీ పథకాలను రైతాంగానికి సకాలంలో అందించాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు ఇచ్చిన హామీ ప్రకారం పెంచి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ నాయకులు వీరబోయిన బాలయ్య, పొన్నం బ్రహ్మం, యల్లావుల సైదయ్య, బూరగొమ్ముల కోటయ్య, వీరయ్య, కిట్టయ్య, కోటయ్య, యల్లావుల శివ, గడ్డం రామానుజం, ధరావత్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

**- ఛలో హైదరాబాద్ తరలివెళ్లిన న్యూడెమోక్రసీ నాయకులు**
**- సి.పి.ఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ**

**హుజూర్ నగర్, ఫిబ్రవరి 20 (జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి హుజూర్ నగర్ పట్టణం నుండి సీపీఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ పిడిఎస్ యు నాయకులు తరలివెళ్లారు. ఈసందర్భంగా సీ.పీ.ఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు కమల శ్రీను, పిడిఎస్ యు సూర్యాపేట జిల్లా కార్యదర్శి యం చందర్ రావు మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి పంటకు క్వింటాకు ఇరవై ఐదు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులతో సహా రైతులందరికి రైతుభరోసా, రైతు రుణమాఫీ పథకాలను రైతాంగానికి సకాలంలో అందించాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు ఇచ్చిన హామీ ప్రకారం పెంచి ఇవ్వాలన్నారు. గృహ లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతినెల ఇరవై ఐదు వందలు ఇవ్వాలన్నారు. ఆటో కార్మికులకు సం,, రానికి పదియేను వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు, తులం బంగారం అందించాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు గుర్తించి నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని, అప్పటి వరకు నిరుద్యోగులకు భృతి చెల్లించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అర్హులైన వారికి ఇవ్వాలని, ఆర్.టి.సి ని ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ, లేబర్ చట్టాలను తెలంగాణలో తిరస్కరించాలని, డ్రగ్స్, మద్యం మాఫియాను అరికట్టాలని, బూటకపు ఎన్ కౌంటర్లను నిలిపివేయాలని, కుట్రకేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు కమల ఉదయ్ , పుల్లి రవి, చారి, వెంకటేశ్వర్లు, అంబటి నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి, సిలువేరు జానయ్య తదితరులు పాల్గొన్నారు.






# పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం అవసరం విద్యాధికారి వెంకటేశ్వర్లు

**మునగాల, ఫిబ్రవరి 20(జనం సాక్షి):**
మునగాల మండలం ముకుందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన కంప్యూటర్, ప్రింటర్ ను గురువారం మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి సహకారంతో ముకుందాపురం గ్రామ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ ను అందించినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కోసం ఆటోను ఏర్పాటు చేయడం, పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. పాఠశాల అభివృద్ధికి ఎంప్లాయిస్, గ్రామస్తుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు హనుమంతరాజు, పందిరి బ్రాహ్మరెడ్డి, నర్రా ఎల్లారెడ్డి, గ్రామస్తులు కోటిలింగం, అంజి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# క్రేన్ ప్రమాదంలో మృతిచెందిన గండికోట ఎల్లయ్య

**మర్రిగూడ, ఫిబ్రవరి 20,( జనంసాక్షి)**
క్రేన్ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం, గట్ల నర్సింగాపూర్ గ్రామంలో సంఘటన జరిగింది, పూర్తి వివరాలకు వెళితే నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన గండికోట ఎల్లయ్య, వయసు 67 సంవత్సరాలు బ్రతుకుతెరువు కోసం బావులు తవ్వే పని కోసం వెళ్లి క్రేన్ ప్రమాదంలో బావిలో పడి చనిపోవడం జరిగింది, ఎల్లయ్య ముక్కుసూటి మనిషి అని, ఎవరిపై ఆధారపడకుండా సొంతంగా కష్టపడి పని చేసే వ్యక్తిని గ్రామస్తులు విచారణ వ్యక్తం చేస్తున్నారు.

# వారబందీ ఒట్టి మాటలేనా..

**నీళ్లందించుట లో అధికారులు విఫలం**
**గోదావరి నీళ్ళందక ఎండుతున్న వరి పొలాలు**
**రైతుల మధ్య చిచ్చులు పెడుతున్న ఇరిగేషన్ అధికారులు..**
**రోడ్డు పై రాస్తారోకో చేసిన పెన్ పహాడ్ రైతులు**

**ఆత్మకూర్ ఎస్..ఫిబ్రవరి 20(జనం సాక్షి):**
వరి పంటల సాగు కోసం వార బంది ప్రకారం నీళ్లు అందిస్తామని ముందుగా చెప్పిన పాలకులు నిల్లు ఇవ్వడంలో విఫలమయ్యారు. వారం రోజులు వచ్చే నీళ్లలో పంపకాల్లో రైతుల మధ్య అధికారులు వివాదాలు పెడుతున్నారు. ప్రతివారం నీటి కోసం రోడ్డుపై అందోళనకు దినాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆత్మకూరు మండలం కోటి నాయక్ తండ వద్ద ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ డి బి ఎం 71 కాల్వకు నీళ్లు అందించాల్సిన అధికారులు నీళ్లు విడుదల చేసి నాలుగు రోజులు గడుస్తున్నా పెన్పాడు మండలానికి నీళ్లు రాకపోవడంతో వరి పొలాలు ఎండుతున్నాయని గురువారం సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారికోటి నాయక్ తండ %ంతీంజూ% కాల్వ బ్రిడ్జి పై ఆందోళనకు దిగారు. వార బంది ప్రకారం ఈ నెల 16న గోదావరి జిల్లాలు విడుదల చేసిన అధికారులు ప్రధాన కాలువకు నీల్లు అందించకుండా 36ఎల్ కాల్వ ద్వారా మోతే మండలానికి మాత్రమే నీళ్లు తరలించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. అధికారులు నీటి సరఫరా ఇవ్వడంలో పక్షపాతం ఇస్తున్నారు అంటూ నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేశారు. నీటిని విడుదల చేసిన అధికారులు గేట్ల వద్ద సిబ్బందిని రక్షణ కోసం ఏర్పాటు చేయక పోవడం తో రాత్రి వేళల్లో గుర్తు తెలియని కొందరు వ్యక్తులు మెయిన్ కాలువ గేట్లు ముసివేసి నీళ్లు మల్లిస్తున్నారంటూ ఆరోపించారు. గత 10రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ఏకంగా ప్రదాన కాల్వ గేట్ల కు వెల్డింగ్ లు చేసినా అధికారులు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ రావాలంటూ నినాదాలు చేశారు. ఇరిగేషన్ ఏ ఏఈ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సుమారు గంట వరకు రోడ్డు పై ఆందోళన చేయడం తో వాహనాలు కిలోమీటరు మేర స్తంభించాయి. ఇరిగేలేషన్ డీ ఈ రమేష్ తమ సిబ్బందితో వచ్చి మీ ప్రాంతానికి నీటిని విడుదల చేస్తామని హామీ ఇవ్వడం తో ఆందోళన లభించారు. అనంతరం ప్రధాన కాలువకు మూసివేసిన గేట్లనుక్రేన్ ద్వారా తీయడం తో మెయిన్ కెనాల్ నుండి నీటి సరఫరా ప్రారంభమైంది. ప్రతిసారి నీటి సరఫరాలో రైతుల మధ్య వివాదాలు పెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతు డిమాండ్ చేశారు.



కోటి నాయక్ తండ ఎస్సారెస్పీ కాలువ బ్రిడ్జి మీద రోడ్డు పై రాస్తారోకో చేస్తున్న పెన్ పహాడ్ మండల రైతులు

# వీధి కుక్కల దాడిలో గాయలపాలైన జింక

**అటవీశాఖ జిల్లా స్థాయి అధికారులకు విజ్ఞప్తి**
**మాజీ ఎంపీటీసీ విష్ణు**

**మర్రిగూడ, ఫిబ్రవరి 20,( జనంసాక్షి)**
వీధి కుక్కల దాడిలో జింక గాయలపాలైన సంఘటన నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం దామెర బీమానపల్లి గ్రామ శివారులో ఓ రైతు వ్యవసాయ భూమిలో చోటు చేసుకుంది,గురువారం ఉదయం 9 గంటల సమయంలో అక్కడ సంచరిస్తున్న వీధి కుక్కలు జింక ను వేటాడుతున్న సంఘటనను కొంత మంది వ్యవసాయ పనులలో నిమగ్నమై ఉన్న రైతులు చూసి దామెర బీమానపల్లి మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు కు సమాచారం ఇవ్వడం తో మాజీ ఎంపీటీసీ విష్ణు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని అప్పటికే కుక్కల దాడిలో గాయలపాలై కొట్టుకుంటున్న జింకను పరిశీలించి వెటర్నరీ డాక్టర్ కు సమాచారం ఇచ్చి వైద్యం అందించారు మండల అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు అయొక్క జింకను అటవీ శాఖ అధికారులు సందీప్ మరియు అటవీ శాఖ సిబ్బందికి అప్పగించి మెరుగైన వైద్యం కోసం ఆటో సహాయం తో మండల వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు, ఈసందర్భంగా మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు మాట్లాడుతూ ఈ రెండు మూడు సంవత్సరాల కాలం లోనే కుక్కల దాడిలో చాలా జింకలు మృతి చెందాయని కేవలం కుక్కల దాడిలోనే ఇన్ని జింకలు మృతి చెందితే మరి ఇతర జంతువుల వేట వలన ఇంకా చాల జింకలు మృతి చెందుతుండొచ్చు అని అన్నారు, జింకలు మరణించడమే కాకుండా వ్యవసాయ పంటలను నాశనము చేస్తున్నాయని అన్నారు, ఈయొక్క జింకల బెడద నుండి రైతులు వేసిన పంటలను కాపాడి ఈయొక్క వన్య ప్రాణులను ఇక్కడ నుండి తరలించి రైతులకు న్యాయం చేయాలనీ జిల్లా అటవీ శాఖ అధికారులను



అయన కోరారు జింకలు రైతు వేసిన పంటలను తిని తొక్కి ఆగం ఆగం చేస్తున్నాయని రైతులు పంట చేతికి రాక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు వెంటనే అధికారులు స్పందించి గుట్టల మరియు అటవీ ప్రాంతాలకు జింకలను తరలించాలని అయన కోరారు, జింకల బెడద వల్ల దామెర బీమానపల్లి . కమ్మగూడెం. లెంకలపల్లి,సారంపెట,ఇందుర్తి. రాంరెడ్డి పల్లి. చాల గ్రామాల రైతులకు రాత్రి సమయాలలో పంట చేనుకు కాపలాగా ఉంటున్నారని అన్నారు.

# మద్యం సిండికేట్ మాఫియా

# ఆపేవారు ఎవరయ్యా?

○ ప్రభుత్వ సూచనలు బేకతార్.. ○ చోద్యం చూస్తున్న అధికారులు..



**అశ్వరావుపేట ఫిబ్రవరి 20 (జనం సాక్షి):** అశ్వరావుపేట మండల వ్యాప్తంగా మద్యం సిండికేట్ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకీ మితిమీరి పోతున్నాయి.సామాన్య ప్రజానీకం కష్టాన్ని ఆసరాగా చేసుకుని మద్యం మాఫియా కోట్లు గడిస్తున్నారు. వీరిని అదుపు చేసే యంత్రాంగం సైతం వారి కనుసన్నాల్లో నడుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వారిచ్చే ముడుపులకు లొంగుతున్నారా అని మండల ప్రజలు బహుటంగానే చర్చించుకుంటున్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న సమయంలో అధికారులు బెల్ట్ షాపులపై తూతూ మంత్రంగా రైడ్ చేస్తూ ఒకటి రెండు బైండోవర్ కేసులను నామమాత్రంగా నమోదు చేస్తున్నారు.ప్రత్యేక నిఘా ఏర్పరిచి ప్రజలను రక్షించాల్సిన అధికారులే మద్యం మాఫియా నాయకులతో కలిసి పేద ప్రజల కాయ కష్టాన్ని భక్షిస్తున్నారా అని ప్రజలు వాపోతున్నారు.అశ్వరావుపేట మద్యం మాఫియా బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ పంచాయతీకొక పాతిక బెల్టు షాపులు అనే విధంగా ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన వైన్ షాపుల్లో ఎమ్మార్పీ దరకే మందు లభించును అని నామమాత్రపు బోర్డులు పెట్టి ఎక్కువగా అమ్ముడుపోయే బ్రాండ్లను బెల్టు షాపులకు తరలించి అధిక మొత్తంలో ఒక్కొక్క



బాటిల్ కు 30 రూపాయల నుంచి 60 రూపాయల వరకు దండుకుని సొమ్ము చేసుకుంటున్నారు.ఎక్సైజ్ అధికారులకు కూతవేటు దూరంలో ఇంత తతంగం జరుగుతున్న కనీసం అధికారులు కన్నెత్తైన చూడకపోవటంతో మండల ప్రజలు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం పేరుకే వైన్ షాపులకు అనుమతిని ఇస్తున్నప్పటికీ అనుమతి పొందిన వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి బెల్ట్ షాపుల దందాను ప్రోత్సహిస్తూ కోట్లు గడిస్తున్నారు. మద్యం మాఫియా సిండికేట్ వ్యాపారులు కష్టేఫలి అనే నినాదానికి నిలువుటద్దంగా నిలుస్తున్నారు. మారుమూల గ్రామాల్లో సైతం మద్యం ఏరులై పారటంతో కుటుంబాలు చిన్నాభిన్నమవు తున్నాయి. నిత్యవసర వస్తువులు దొరకని గ్రామం ఉందేమో కానీ మద్యం దొరకని గ్రామం లేకుండా మద్యం మాఫియా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ బ్రతుకులు మారతాయని ప్రజలు ఎన్నో ఆశలతో అధికారం కట్టబెడితే ఇదే అదునుగా పలువురు నాయకులు బెల్టు దందాకు ప్రోత్సాహం కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా బెల్టు దందాను ప్రోత్సహించబోమని ఎక్సైజ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కానీ అధికారులు ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి లోకల్ నాయకుల అండదండలతో బెల్టు దందాను ప్రోత్సహిస్తూ సామాన్య ప్రజల కష్టాన్ని ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు అనధికారికంగా నిర్వహించే బెల్టు దందాను అరికట్టాలని తమ జీవితాలను నిలబెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. పలు స్వచ్ఛంద సేవా సంస్థల నాయకులు బెల్టు దందాను అరికట్టాలని మండల ప్రజలు ఆశిస్తున్నారు.



## నంద్యాల శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను సాధించాలి..

### వర్ధంతి సభలో జూలకంటి రంగారెడ్డి..

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 (జనం సాక్షి)**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్ రెడ్డి (ఎన్ ఎస్ ఆర్) ఆశయాలను సాధించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఎన్ ఎస్ ఆర్ 6 వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ ఆర్ అంటే ఒక వ్యక్తి కాదని ఆయన ఒక శక్తి అని కొనియాడారు. నిత్యం పీడిత ప్రజల కోసం పనిచేశారని, సంపన్న వర్గంలో పుట్టి పేద ప్రజల కోసం ఉద్యమాలు చేసారని గుర్తు చేశారు. ఆయన చేసిన త్యాగాలు, ఉద్యమాలు మరువలేనివని, ఆయన చూపిన మార్గంలో ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్య వంతులను చేయాలన్నారు. దేశానికి కమ్యూనిస్టులు అవసరమని, ప్రతి ఒక్కరికి కూడు, గూడు, ఉపాధి, విద్య, వైద్యం ఉచితంగా అందిచాలన్నారు. పాలకుల విధానాలతో ప్రజలు విసిగిపోయినారని త్వరలోనే తిరుగుబాటు వచ్చి ప్రజా పోరాటాలు జరుగుతాయన్నారు. ఎన్ ఎస్ ఆర్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు పని చేయాలని, ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, పోలేబొయిన వరలక్ష్మి, వినోద్ నాయక్, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, సి ఐ టియు నాయకులు తిరుపతి రామ్మూర్తి, కోటిరెడ్డి, ఊర్మిల, అరుణ, గోవర్ధనా, లక్ష్మీ నారాయణ, రాంచంద్రు, మట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా

## ముందుకు కొనసాగుతాం

### నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు

**మునగాల, ఫిబ్రవరి 20(జనంసాక్షి):** జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా వారి సమస్యల పరిష్కారం దిశగా ముందుకు కొనసాగుతామని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. మునగాల మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన స్నేహ టీవీ రిపోర్టర్ సోమపంగు వెంకటేశ్వర్లు గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ తరపున గురువారం వెంకటేశ్వర్లును పరామర్శించారు. అనంతరం ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం 5వేల రూపాయల చెక్కును వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, చెరుకుపల్లి శ్రీకాంత్, తోటపల్లి నాగరాజు, కలకొండ బుచ్చిరాములు, కుర్ర రామారావు, గడ్డం లక్ష్మీనారాయణ, మొగిలిచర్ల నాగరాజు,సోమపంగు సూర్య తేజ తదితరులు పాల్గొన్నారు.

## సంతు సేవాలాల్, మారెమ్మ ఆలయాల నిర్మాణానికి రూ 2..15 లక్షల విరాళం అందజేత





కల్లూరు ఫిబ్రవరి 20(జనం సాక్షి) కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించదలచిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ , మారెమ్మ తల్లి ఆలయాల నిర్మాణానికి కల్లూరు పట్టణానికి చెందిన చిక్కుల వెంకట రామారావు, చిక్కుల రమేష్, మురళీకృష్ణ సోదరులు 2, లక్షల15, వేల116 రూపాయలను సంత సేవాలాల్ గోర్ సేన కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన లంబాడా గిరిజనులు, గ్రామ ప్రజలు సంత్ సేవాలాల్ మారెమ్మ ఆలయాల నిర్మాణాలు గ్రామంలో చేపట్టాలని ఇటీవల నిర్ణయించడం జరిగింది. దీంతో కల్లూరు పట్టణానికి చెందిన .చిక్కుల అనసూయ , కీర్తిశేషులుచిక్కుల అప్పయ్య దంపతుల కుమారులు చిక్కుల వెంకట రామారావు చిక్కుల రమేష్ ,చిక్కుల మురళీకృష్ణ , గంధం స్వరాజ లక్ష్మి లక్ష్మీపురం గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఆలయ నిర్మాణం కొరకు రెండుకుంటల స్థలం కొనుగోలు చేసేందుకు గాను రూ " 2,15,116 విరాళంగా అందజేశారు. అదేవిధంగా లక్ష్మీపురం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుగులోతు లక్ష్మి, సూక్య దంపతులు ఆలయ నిర్మాణానికి ఒక కుంట స్థలం గ్రామ ప్రజల సమక్షంలో దానంగా అందజేశారు. ఆలయాల నిర్మాణానికి స్థలం కొనుగోలుకు దాతల ద్వారా సహకారం అందించేందుకు కృషి చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుపసుమర్తి చందర్ రావును సంత్ శ్రీ సేవాలాల్ లక్ష్మీపురం గోర్ సేన తరుపున శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆలయాల నిర్మాణానికి భారీ మొత్తంలో విరాళం అందజేసిన దాతలు చిక్కుల రమేష్ దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బానోతు రాంప్రసాద్, భానోత్ ధర్మ, భూక్య కృష్ణ, భూక్య మోతిలాల్, గుగులోత్ కృష్ణ, పుర ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమత రెడ్డి ప్రభాకర్ రెడ్డి, గుగులోత్ ప్రసాద్ తదితరులతో పాటు విరాళం అందజేసిన దాతలు,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన పొట్లపూల శ్రీనివాసరావు



**పెనుబల్లి ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**

పెనుబల్లి మండలం విఎం బంజర్ పోలీస్ స్టేషన్ లో ఐదు సంవత్సరాలు పాటు హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసి స్పెషల్ బ్రాంచ్ కి బదిలీపై వెళ్లిన పొట్లపూల శ్రీనివాసరావు ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు,ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందనలు తెలిపారు,హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసి ప్రజల ఆదరాభిమానాలు పొంది, ఏఎస్ఐగా పదోన్నతి రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**

భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పోలీసులు అక్రమంగా ఇసుక లోడ్ చేసుకుని వెళుతున్న లారీని గురువారం పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎస్సై రాజేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని సారపాకలో నిల్వచేసిన ఇసుకను లోడ్ చేసుకుని లారీలో తరలిస్తుండగా సారపాకలోని ఆర్చ్ సమీపంలో పోలీసు సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ కీలకం

## యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో పసుమర్తి విశ్వనాథ్



**పెనుబల్లి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ కీలకమని సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసువార్త విశ్వనాథ్ అన్నారు.శ్రీమతి సోనియమ్మ కుటీరంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరానికి సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ హాజరయ్యారు,ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ సోనియమ్మ కుటీరంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా అధికార పత్రాన్ని తీసుకోవడం చాలా సంతోషకరం అన్నారు, అలాగే కాంగ్రెస్ పార్టీలో నాయకులుగా ఎదగాలంటే ప్రజలతో మమేకం అవుతూ వారి యొక్క అవసరాలను తీర్చుకుంటూ పార్టీ బలోపేతానికి చేయాల్సిన కృషి గురించి శిక్షణ శిబిరంలో తెలుసుకోవడం జరిగిందన్నారు,ఈ మూడు రోజుల శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్, నేషనల్ ఇన్చార్జులు, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్చార్జులు,మంత్రి పొన్నం ప్రభాకర్, సి. డబ్ల్యూ.సి ప్రత్యేక ఆహ్వానిలు ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీ చందర్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శివసేన రెడ్డి, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, వారందరూ ఇచ్చిన సూచనలన్నిటిని తప్పకుండా సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజలతో అలాగే సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా దయానంద్ రాగమయి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తూ నాయకులుగా తయారవలసిన వాళ్లను ప్రోత్సహిస్తూ పని చేస్తారని అన్నారు, ఈ సందర్భంగాసత్తుపల్లి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరి అవసరాలను తీర్చుకుంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు.



## సోమప్ప జాతర పోస్టర్ ఆవిష్కరణ

**నేరేడుచర్ల (జనంసాక్షి):**
మండలంలో సొమారం(బూర్గుల తండా)లో భృగు మాలిక సోమప్ప సోమేశ్వర దేవాలయంలో ఈ నెల 24 నుంచి 28 వరకు జరగనున్న శివరాత్రి పండగ సందర్భంగా వాల్పోస్టర్ ను సోమప్ప దేవాలయ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ,ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లోడంగి లక్ష్మయ్య, డైరెక్టర్, పెండెం సైదులు,మాలోతు బాలమణి, నాగు, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోణతం చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి,గ్రామ ముఖ్య నాయకుడు రహీం,గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్,మండల ప్రధాన కార్యదర్శి అజయ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,పాండు నాయక్, రంగారెడ్డి,అజీజ్ ,కృష్ణారావు, వెంకయ్య, నాగు, గంట సైదులు, పెండెం సైదులు,గోవర్ధన్,రవి, కరుణాకర్,మన్నయ్య,సొందు, వెంకటేశ్వర్లు,రంగప్ప,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

## చేల్లం పాండురంగారావు



**చింతపల్లి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**
విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు అన్నారు..చింతపల్లి మండలం కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు ,ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలంటే లక్ష్యంతో చదవాలని చెడును తుంచేసి మంచిని అలవర్చుకొని ముందుకు సాగాలని మాదకద్రవ్యాలకు విష సంస్కృతికి ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండి చదవాలన్నారు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలంటే ఎంచుకున్న మార్గం సరైనది ఉండాలన్నారు... పి ఆర్ ఆర్ ఫౌండేషన్ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సుమారు 3000 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఫౌండేషన్ నెంబర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు....




## నేమ్మికల్ పాఠశాలను కళాశాల నూతన భవనం లోకి మార్చాలి

**ఆత్మకూర్ ఎస్ ఫిబ్రవరి 20,జనంసాక్షి**
మండల పరిధిలోని నేమ్మికల్ జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు శిథిలావస్థకు చేరడం వల్ల పాఠశాలను కళాశాల కోసం నిర్మించి నిరుపయోగంగా ఉన్న నూతన భవనం లోకి మార్చాలంటూ మండల విద్యా కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో హసీం కు గురువారం వినతి పత్రం ఇచ్చారు . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తరగతి గదులు కూలుటకు సిద్ధంగా ఉన్నాయని విద్యార్థులు ప్రాణ భయంతో విద్యకు దూరమవుతున్నారని వెంటనే కళాశాల కోసం అదనంగా నిర్మించిన భవనం నిర్మాణం పూర్తయి నాలుగేళ్లు గడుస్తున్న నిరుపయోగా ఉందని అందులోకి పాఠశాలను మార్చి విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ లు నాగమ్మ, లక్ష్మమ్మ, పద్మ, లింగమ్మ, ఎంవీఎఫ్ ఇన్చార్జి లలిత, సైదమ్మ, అలివేలు , లక్మి తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ పిల్లలకు ఆట బొమ్మలు అందజేత

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 20 ( జనంసాక్షి ) :**
మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో ఉన్న 5వ అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు గురువారం పర్వతం పురుషోత్తం అంగన్వాడీ సూపర్ వైజర్ మంజుల చేతుల మీదుగా ఆట బొమ్మలు అందజేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ దాతలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరిం చడం అభినందనీయం అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, మధ్యాహ్న భోజనం, పౌష్టికాహా రాలను గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వరికుప్పల వెంకటమ్మ, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

# ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని టీటీటీడబ్ల్యూఎస్ నీలగిరి 171బ్యాచ్ కు చెందిన పగిడోజు వెంకటరమణ అన్నారు.బుధవారం నాగారం మండలం ఫణిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ తరగతులు వల్ల విద్యార్థుల్లో క్రియేటివిటీ, గోల్ సెట్టింగ్, మెమరీ స్కిల్స్, మాట్లాడగల నైపుణ్యాలు పెరుగుతాయని అన్నారు. గ్రామీణ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ తరగతుల నిర్వహణకు సహకరించిన ఉపాధ్యాయులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.తాను ఇంగ్లీష్ లెక్చరర్ గా పనిచేస్తూ సేవా దృక్పథంతో గ్రామీణ ప్రాంత విద్యార్థుల కొరకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ వెంకటరెడ్డి, యాకూబ్ పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా చకిలం శ్రీనివాసరావు జయంతి వేడుకలు



**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 20,జనంసాక్షి**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, చకిలం శ్రీనివాసరావు102 వ జయంతి వేడుకలను నల్లగొండ రామగిరి లోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు,సానుభూతిపరులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చకిలం తనయుడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చకిలం అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎంపీగా,ఎమ్మెల్యేగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఆయన చేసిన సేవలను ఆయన కొనియాడారు.ధైర్య సాహసాలకు మారుపేరుగా నిలిచిన చకిలం శ్రీనివాసరావు ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడు అన్నారు.పేద,మధ్యతరగతి ప్రజల కొరకు ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు.శ్రీనివాస రావు అంటేనే నలగొండ అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో రాపోలు దత్త గణేష్,పంకజ్ యాదవ్,రాజేందర్ రావు,నరేందర్ రావు,రాజు,మాజీ వైస్ ఎంపీపీ పద్మ రామకృష్ణ, పెద్ద సూరారం మాజీ సర్పంచ్, సయ్యద్ పర్వేజ్,ఎం నరేందర్ రెడ్డి,విజయ్ కుమార్,కొత్త రామేశ్వరి జయప్రకాశ్ రెడ్డి, శరత్ రెడ్డి,నారయ్య పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్ కు టిఎల్ఎం ను అందజేసిన ఐకేకేఏ ఫౌండేషన్



హైదరాబాద్ కు చెందిన ఐకెకెఏ ఫౌండేషన్ సహకారంతో 50వేల రూపాయల విలువగల బోధనా ఆభ్యాస సామాగ్రిని చిట్యాల పట్టణంలోని భవిత సెంటర్ అందజేశారు అలాగే చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ పాల్గొని మాట్లాడుతూ భవిత సెంటర్ కు టిఎల్ఎం ను ఐకేకేఏ ఫౌండేషన్ ను అభినందించడం జరిగింది. టిఎల్ఎం బోధన అభ్యసన కార్యక్రమాలు నిర్వహించి పిల్లల మానసిక సామర్థ్యాలకు పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు చిలక రాజు శ్రీనివాస్,ఐకేఏ ఫౌండేషన్ సభ్యులు అఖిల్ రెడ్డి,భరత్ చంద్ర గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య,ఐఆర్పి ఆవుల గీత తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఉద్యోగుల ఒక గంట సమ్మె



దేవరకొండ, ఫిబ్రవరి 20(జనంసాక్షి): భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి లో అతిపెద్ద ఉద్యోగ సంస్థ ఐనా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీసు ప్రాంగణంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మధ్యాహ్నం భోజన సమయానికి ముందు ఒక గంట సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీఈయూ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.బి నరేందర్, ఐ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ సమ్మె ప్రధాన డిమాండ్లుగా 3 మరియు 4వ తరగతి ఉద్యోగుల నియామకాలను వెంటనే చేపట్టాలని, అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థ విధానాలకు అనుగుణంగా ఎల్ఐసి లో అతిపెద్ద ఉద్యోగ సంస్థ అయిన ఏఐఈఏకు గుర్తింపు నివ్వాలని, 1996లో నోటిఫికేషన్ ద్వారా రిక్రూట్మెంట్ అయిన వారందరికీ పాత పెన్షన్ స్కీం వర్తింపజేయాలని ఎన్పో-జీవో 57 అమలు చేయాలని ఈ సమ్మెలో పాల్గొంటున్నామన్నారు. ముఖ్యంగా భారతదేశ వ్యాప్తంగా నిరుద్యోగ సంస్థ విపరీతంగా పెరుగుతున్న సందర్భంలో ఎల్ఐసి లో 3 మరియు 4 తరగతి ఉద్యోగులు 1997లో 57,441 ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య ప్రస్తుతం 42,632 కు పడిపోయిందని,అంటే దాదాపు ఏడేళ్లలో 15 వేలకు పైగా ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయిందని తెలియజేశారు. భారతీయ జీవిత బీమా సంస్థ దేశ ప్రగతికి ఎంతో తోడ్పాటు అందిస్తుందని, అటువంటి ప్రభుత్వ రంగ సంస్థను నిర్వీర్యం చేసే చర్యలను ప్రభుత్వం విడనాడాలని తెలియజేశారు. ఈ సమ్మెకు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ తమ పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. అదేవిధంగా సిఐటీయు నాయకులు కే పర్వత రెడ్డి, టియాఫ్ నాయకులు నిరంజన్ గౌడ్, తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐసిఈయు దేవరకొండ బ్రాంచ్ నాయకులు చిలుకూరి పరమేశం, వల్లాల శ్రీనివాస్, జె.ఆంజనేయులు, గుండగోని శ్రీనివాస్, విజమూరి శ్రీనివాస్, యన్.రామకృష్ణ, గుణగంటి శేఖర్, డి.విజయ్ కుమార్ గౌడ్, పి.సంధ్యారాణి, విశ్రాంత ఉద్యోగి రామరాజు, ఫహీమ్, సతీష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి అండగా జాంబవ మహాసేన

రామన్నపేట, ఫిబ్రవరి 20 (జనంసాక్షి): మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నోముల స్వామి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి జాంబవ మహాసేన అండగా నిలబడి 13100 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరుపేదలకు అండగా ఉండి నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ గూడ ఆర్ సి ఐ నోముల నర్సయ్య , నోముల యాదగిరి, నోముల సుదర్శన్, చిప్పలపల్లి రవీందర్, నోముల మల్లేష్, నోముల స్వామి, ముత్యాల శివ, నోముల శ్రీరాములు, నోముల పతాప, చిప్పలపల్లి లక్ష్మయ్య, చిప్పలపల్లి రామచంద్రం, నోముల నరసింహ, నోముల లింగయ్య, నోముల విష్ణు, నోముల పర్వతాలు, చిప్పలపల్లి నరసింహ, నోముల నరసింహ, నోముల లింగస్వామి, నోముల చిరంజీవి, చిప్పలపల్లి రాములు, నోముల మురళి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర..

## శాసనమండలి శాసనసభ భవనాలను తొలగించిన విద్యార్థిని విద్యార్థులు

## ఎక్స్పోజర్ హైదరాబాద్ 2025

## పీఎం శ్రీ పథకానికి ఎంపికైన పాఠశాల




చిట్యాల(జనంసాక్షి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8,9,10 వ తరగతులకు విద్యార్థిని విద్యార్థులను విజ్ఞాన విహార యాత్రకు తీసుకెళ్లడం జరిగింది హైదరాబాదు నగరంలోని చారిత్రాత్మకం ప్రదేశాలైన సాలార్జంగ్ మ్యూజియం,గోల్కొండ కోట, హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్, తెలంగాణ రాష్ట్ర శాసనసభ, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభా ప్రాంగణాలను తిలకించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి మాట్లాడుతూ పీఎం శ్రీ పథకానికి ఎంపికైన చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను తెలంగాణ రాష్ట్రంలోని చారిత్రాత్మక ప్రదేశాలను ఎక్స్పోజర్ హైదరాబాద్ 2025 పేరిట మన ప్రదేశాలను తిలకించడం జరిగింది ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి తెలంగాణ రాష్ట్ర శాసనసభ,శాసనమండలి సభలను సందర్శించిన మొదటి పాఠశాల చిట్యాల జిల్లా పరిషత్ పాఠశాల కావడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. శాసనసభ,శాసనమండలి భవనం లను తిలకించడానికి అనుమతి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ కార్యదర్శి డాక్టర్ వి నరసింహచార్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాల పట్టివేత



సంస్థాన్ నారాయణపురం (జనంసాక్షి): ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయాలలో అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్ వాహనాలను పోలీసులు పట్టుకొని స్టేషన్ కు తరలించారు.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా మేళ్ల చెరువు నుండి మట్టి తరలిస్తున్నారు. పెట్రోలింగ్ లో భాగంగా అర్ధరాత్రి సమయంలో పోలీసులు గస్తీ కాస్తుండగా ఈ వాహనాలు పట్టుబడ్డాయి. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పోలీసులు అర్ధరాత్రి సమయంలో సదరు వాహనాలను స్టేషన్ కు తరలించారు. గత కొన్ని రోజులుగా అర్ధరాత్రి సమయాల్లో స్థానికంగా నిర్వహిస్తున్న ఇటుకబట్టీలకు అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు తెలుస్తుంది. దీనిపై స్థానిక తహసీల్దార్ కు రిపోర్టు పంపిస్తామని తహసీల్దార్ ఆదేశాల ప్రకారం వాహన యజమానులపై చర్యలు ఉంటాయని స్థానిక ఎస్సై జగన్ తెలిపారు. అనుమతులు లేకుండా అర్ధరాత్రి సమయాలలో మట్టిని తరలించే వాహనాలపై చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

## -3వ వార్డ్ అధ్యక్షుడు నాగేంద్రబాబు



హుజూర్ నగర్, ఫిబ్రవరి 20 (జనం సాక్షి): పట్టణంలోని మూడో వార్డ్ లో రిక్షా తొక్కుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఉత్తేర్ల యాదగిరి అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న విషయాన్ని హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డికి తెలియజేయగా వారి సహాయంతో మూడో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగిడి నాగేంద్రబాబు గురువారం నిరుపేద కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని అందించారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తామని వారికి ధైర్యం చెప్పారు. వార్డులో ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డ్ బూత్ సభ్యులు వెంకట్ రెడ్డి, గంగరబోయిన రాధిక, సంధ్య, సైదా లు పాల్గొన్నారు.

# ముస్లిం ఉద్యోగుల పనివేళల్లో వెసులుబాటు పట్ల హర్షం

## మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు షేక్ పాషా



మునగాల, ఫిబ్రవరి 20(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ మాసం మార్చి రెండు నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా ప్రభుత్వంలో వివిధ శాఖల్లో పని చేసే ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు, టీచర్లు ఇతర సిబ్బంది ఉద్యోగులకు పని సమయం కంటే ఒక గంట వెసులుబాటు కల్పించడం హర్షనీయమని మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు షేక్ పాషా గురువారం ఓ ప్రతిక ప్రకటనలో తెలిపారు. ముస్లిం మతపరమైన కార్యక్రమాలను చేసుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తూ రంజాన్ నెల మొత్తం సాయంత్రం నాలుగు గంటలకు ఇంటికి వెళ్లే విధంగా ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# ఉచిత ఎల్ఆర్ఎస్ హామీ ఏమైంది?

## బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నవీన్ కుమార్.



నేరేడుచర్ల,ఫిబ్రవరి 20 (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా ఎల్ఆర్ఎస్ను అమలు చేస్తామని,అధికారం లోకి రాగానే స్వరం మారిపోయిందని బీఆర్ఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ విమర్శించారు. గురువారం ఆయన నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజల రక్తాన్ని పీల్చాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ప్రజలు ఎవరూ ఫీజు చెల్లించవద్దని,అప్పుల భారాన్ని ఎల్ఆర్ఎస్ రూపంలో ప్రజల మీద వేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉచితం అని చెప్పిన కాంగ్రెస్ నాయకులే నేడు ఎల్ఆర్ఎస్ పేరుతో దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసి దండుకొని ఢిల్లీకి మూటలు పంపుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏటీఎం గా చేసుకొని ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో ఖర్చుచేయడానికి ఎల్ఆర్ఎస్ పేరుతో దోపిడికి తెరలేపారని ఆరోపించారు. అమలు కాని వాగ్దానాలు ఇచ్చి ఇప్పుడు మాయమాటలు చెప్పి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ నాయకుల మీద ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైందన్నారు.

# వేసవి కంటే ముందే నీటి సమస్యపై స్పందించిన కార్యదర్శి

## గ్రామ కార్యదర్శి నరేందర్ రెడ్డి



హుజూర్ నగర్, ఫిబ్రవరి 20 (జనం సాక్షి): నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం అల్లిపురం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై అల్లిపురం గ్రామ కార్యదర్శి జి.నరేందర్ రెడ్డి వెంటనే స్పందించారు. గురువారం ఆయన గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పనులను, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులను గుర్తించి వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందిచే పనులు చేపించారు. గ్రామంలో జెసిబి తో పైప్ లైన్ పనులను చేయించి మరమ్మతులు చేయించారు. పలుచోట్ల పైపులు పగలగా వాటిని జాయింట్ చేయించారు. అదేవిధంగా గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అందరికీ నీరు అందేలా చర్యలు తీసుకోవడం, వేసవి కంటే ముందే నీటి సమస్యపై వెంటనే స్పందించిన కార్యదర్శికి పలువురు గ్రామస్తులు, పెద్దలు అభినందనలు తెలిపారు.

